డేటా ఎంట్రీని త్వరగా పూర్తి చేయాలి

- నియోజకవర్గ పర్యటనలో సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి
- ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పరిశీలన

తల్లాడలో ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించి అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

కారేపల్లి/ కల్లూరు/ పెనుబల్లి/ తల్లాడ/ వేంసూరు/ వైరా టౌన్, జనవరి 10: ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి సూచించారు. నియోజకవర్గంలో బుధవారం పర్యటించిన ఆమె ఆయా మండలాల్లో జరుగుతున్న దరఖాస్తుల డేటా ఎంట్రీని పరిశీలించారు. ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. కల్లూరు, పెనుబల్లి, తల్లాడల్లో జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు.వేంసూరులో జరుగుతున్న డేటా ఎంట్రీని తహసీల్దార్ రాజు పరిశీలించారు. వైరా, కారేపల్లిల్లో కొనసాగుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియను అదనపు కలెక్టర్ సత్యప్రకాశ్, స్పెషలాఫీసర్ సత్యనారాయణ పరిశీలించారు.

'గ్యారెంటీ'లను అమలు చేస్తాం

- అవంతరాలు ఎదురైనా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాం
- ఖమ్మం రూరల్ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం రూరల్, జనవరి 10: ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం పర్యటించిన ఆయన.. మల్లెమడుగు, ఏదులాపురం, కొండాపురం గ్రామాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న పల్లె వైద్యశాలలను ప్రారంభించారు. ఆరెంపుల గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ ఎంపీటీసీ కొండలు ఇంటికి వెళ్లి కొండలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏదులాపురం హెల్త్ సబ్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఎన్ని అవంతరాలు వచ్చిన ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి చిత్తశుద్ధితో పనిచేస్తామని అన్నారు. అనంతరం మార్గమధ్యలోని ఏదులాపురం ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వీపీ గౌతమ్, అధికారులు, నాయకులు డాక్టర్ మాలతి, రవీందర్‌రెడ్డి, డాక్టర్ శ్రీదేవి, బాలసాని లక్ష్మీనారాయణ, తుంబూరి దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వెంకటయ్య మృతికి మాజీ ఎమ్మెల్యే కందాళ సంతాపం

వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కందాళ, నాయకులు

ఖమ్మం రూరల్/ తిరుమలాయపాలెం, జనవరి 10: బీఆర్ఎస్ నాయకుడు మేదర మట్ల వెంకటయ్య ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి బుధవారం కామంచికల్ శివారు ముత్యాలగూడెంలోని వెంకటయ్య ఇంటికి వెళ్లి అతడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, నాయకులు అక్కినపల్లి వెంకన్న, బద్దె నిరంజన్, జర్పుల లక్ష్మణ్‌నాయక్, అప్పారావు, రమణయ్య, మేకల ఉదయ్ తదితరులు ఉన్నారు.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం మండలం జూపెడ మాజీ సర్పంచ్ నిమ్మల వెంకటరెడ్డి తల్లి రంగమ్మ ఇటీవల మృతిచెందింది. విషయం తెలుసుకున్న పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు.

ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం: మంత్రి పొంగులేటి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 10: టీఎస్‌పీఎస్‌సీని ప్రక్షాళన చేస్తామని, ఈ ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రైట్ ఛాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో బుధవారం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. త్వరలో వెలువడే నోటిఫికేషన్లకు దరఖాస్తు చేసుకొని నిరుద్యోగులందరూ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లాలో శిక్షణ తీసుకోలేని అభ్యర్థులకు అవసరమైన మెటిరియల్, శిక్షణ అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నూరుశాతం అమలు చేస్తామన్నారు. అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన అంగన్‌వాడీలు

మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఏఐటీయూసీ అంగన్‌వాడీ యూనియన్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు సీతా మహాలక్ష్మి నేతృత్వంలో మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్‌కే హస్నాబీ, మేడా సునీత, గోవిందమ్మ, వీరమ్మ పాల్గొన్నారు.

నేటి నుంచి ఆరు రోజులు ఖమ్మం ఏఎంసీకి సెలవులు

ఖమ్మం వ్యవసాయం, జనవరి 10: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు గురువారం నుంచి ఆరు రోజులపాటు సెలవులు ఉంటాయని మార్కెట్ కమిటీ అసిస్టెంట్ సెక్రటరీ వజీర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమావాస్య కారణంగా గురువారం సెలవని, ట్రాన్స్‌పోర్టు ఇబ్బంది కారణంగా 12న శుక్రవారం పత్తియార్డుకు సెలవని అన్నారు. కానీ మిర్చియార్డులో క్రయవిక్రయాలు జరుగుతాయన్నారు. అలాగే, 13న శనివారం, 14న ఆదివారం వారాంతపు సెలవులు ఉంటాయన్నారు. 15న సోమవారం మకర సంక్రాంతి, 16న మంగళవారం కనుమ సందర్భంగా సెలవులు ప్రకటించినట్లు చెప్పారు. 17న బుధవారం తిరిగి మార్కెట్లో క్రయవిక్రయాలు ప్రారంభమవుతాయన్నారు. రైతులు ఈ విషయాన్ని గ్రహించి సహకరించాలని కోరారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే..

సహించేది లేదు

- అక్రమ మైనింగ్, ఇసుక రవాణాపై ఉక్కుపాదం
- మీడియాతో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్

మాట్లాడుతున్న సీపీ సునీల్

మామిళ్లగూడెం, జనవరి 10: ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని, చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు ఎంతటి వారైనా వదిలిపెట్టమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్‌లో బుధవారం విలేకర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసులు సివిల్ కేసులపై అత్యుత్సాహం ప్రదర్శిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సిటీ పోలీస్ యాక్ట్‌ను పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. పోలీసులు పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్, ఆర్ఎండ్‌బీతోపాటు ఇతర శాఖల సమన్వయంతో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. మాదక ద్రవ్యాల రవాణా కట్టడి చేస్తామన్నారు. మాదక ద్రవ్యాలు అమ్మేవారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అక్రమ మైనింగ్, అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. సైబర్ నేరాలపై బాధితులు 1930కు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతి సోమవారం కమిషనరేట్‌లో గ్రీవెన్స్ నిర్వహించి బాధితుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. శాంతిభద్రతల పరంగా ప్రజలు ఎవరైనా పోలీసులను సంప్రదించవచ్చన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా టౌన్, జనవరి 10: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల, ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, మట్టా రగమయి, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

అప్పు చెల్లించాలని అడిగినందుకు కత్తితో దాడి

మామిళ్లగూడెం, జనవరి 10: అప్పు తీర్చాలని అడిగిన కిరాణా దుకాణ యజమానితోపాటు మరో ఇద్దరిపై ఓ వ్యాపారి కాత్తితో దాడి చేసి గాయపరిచిన ఘటన ఖమ్మంలో చోటుచేసుకుంది. టూటౌన్ సీఐ కుమారస్వామి కథనం ప్రకారం.. ఖమ్మం ద్వారకానగర్‌కు చెందిన మన్నెపల్లి శ్రీకాంత్ కిరాణా దుకాణం నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. కొవిడ్ సమయంలో అతడి వద్ద హరిఓం గుప్తా అనే వ్యక్తి రూ.25 వేలు విలువ చేసే నిత్యావసర సరుకులను అప్పుగా తీసుకున్నాడు. హరిఓం నాటి నుంచి అప్పు చెల్లించకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. శ్రీకాంత్ అనేక సార్లు డబ్బులు ఇవ్వాలని అడిగప్పటికీ హరిఓం నుంచి స్పందన వచ్చేది కాదు. శ్రీకాంత్ విసిగి వేసారి మంగళవారం హరిఓం నివాసానికి వెళ్లాడు. తనకు రావాల్సిన డబ్బు ఇవ్వాలని హరిఓంను నిలదీశాడు. దీంతో హరిఓం కోపోద్రిక్తుడై శ్రీకాంత్‌పై కత్తితో పొట్టలో పొడిచాడు. స్థానికులు చనిన అక్కడే ఉన్న మన్నెపల్లి మల్లికార్జున్, బోడే పూడి శ్రీనివాస్ ఇది గమనించిన హరిఓంను నిలువరించేందుకు యత్నించారు. హరిఓం తిరిగి వారిద్దరిపైనా దాడి చేసి గాయపరిచాడు. క్షతగాత్రుల ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు హరిఓంపై కేసు నమోదు చేశారు.

పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి: తహసీల్దార్

మధిర, జనవరి10: వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో డిగ్రీ పూర్తి చేసుకున్న వారందరూ కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని మండల సహాయ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు బుధవారం సూచించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 6లోగా ఫారం-18 ద్వారా http://www.ceotelangana.nic.in వెబ్‌సైట్‌లో ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత ధ్రువీకరణ ప్రతినీ గెజిటెడ్ అధికారితో అటెస్ట్ చేయించాలన్నారు.

సంక్రాంతికి సరిపడా బస్సులు: ఆర్టీసీ సత్తుపల్లి డీఎం

సత్తుపల్లి టౌన్, జనవరి 10: సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికులకు సరిపడా బస్సులు ఉన్నాయని ఆర్టీసీ సత్తుపల్లి డీఎం రాజ్యలక్ష్మి తెలిపారు. మహాలక్ష్మి పథకం అమలులో ఉన్నందున రద్దీ నేపథ్యంలో ప్రయాణికులు తమ ప్రయాణాలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు. తన కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బస్సులు నడపడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతల విరాళం

వైరా టౌన్, జనవరి 10: వైరా పోలీస్‌స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు పలువురు దాతలు విరాళాలు సేకరించారు. వాటిని స్థానిక ఎస్ఐ మేడా ప్రసాద్‌కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ వైరా రింగు రోడ్డు సెంటర్‌లో రెండు, మధిర రోడ్డులో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సుమారు లక్ష వరకూ ఖర్చవుతుందని అన్నారు. దాతలు స్వచ్ఛందంగా స్పందించాలని కోరారు.

నామినీ కుటుంబానికి బీమా పరిహారం అందజేత

ఎర్రుపాలెం, జనవరి10: ఇటీవల మృతిచెందిన పొట్టేటి నాగరాజురెడ్డి మండలంలోని రాజుపాలెం పీఏసీఎస్ సొసైటీలో సభ్యుడిగా ఉన్నాడు. సొసైటీ ద్వారా మంజూరైన రూ.50 వేల బీమా పరిహారాన్ని మృతుడి భార్య కుమారికి ఎర్రుపాలెం డీసీసీబీలో సొసైటీ అధ్యక్షుడు వేల్పుల కృష్ణారెడ్డి, బ్రాంచ్ మేనేజర్ ఎం.వీరభద్రరావు బుధవారం అందజేశారు. అసిస్టెంట్ మేనేజర్ నాగలక్ష్మి, నాగలక్ష్మి, సెక్రెటరీ శివారెడ్డి పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటిని కలిసిన వర్తక సంఘం బాధ్యులు

ఖమ్మం వ్యవసాయం, జనవరి 10: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఖమ్మం వర్తక సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని మంత్రి స్వగృహంలో వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు ఆధ్వర్యంలో సంఘం బాధ్యులు కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో వర్తక సంఘం బాధ్యులు మెంతుల శ్రీశైలం, జీవై నరేశ్, మన్నెం కృష్ణ తదితరులు ఉన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక చేపల ఉత్పత్తి: రూపేందర్

కూసుమంచి, జనవరి 10: చేపల పెంపకందారులు యాజమాన్య పద్ధతులు, మేత విషయంలో జాగ్రత్తలు తీసుకుంటే మంచి లాభాలు వస్తాయని సూర్యాపేట జిల్లా మత్స్యశాఖ అధికారి రూపేందర్ సింగ్ అన్నారు. జిల్లాకు చెందిన 25 మంది మత్స్య రైతులకు పాలేరులోని మత్స్య పరిశోధనా కేంద్రంలో చేపట్టిన మూడు రోజుల శిక్షణలో భాగంగా మొదటి రోజున బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు వ్యవసాయానికి తోడుగా చేపల పెంపకంతో మంచి లాభాలు గడిస్తున్నారని అన్నారు. పాలేరు శాస్త్రవేత్తలు శ్యాంప్రసాద్, శ్రీనివాస్‌గౌడ్, శాంతన్న తదితరులు రైతులకు శిక్షణ ఇచ్చారు.

12న జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశం: సీఈవో

మామిళ్లగూడెం, జనవరి 10: జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 12న నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో అప్పారావు తెలిపారు. అధికారులు నివేదికలతో హాజరు కావాలన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

కొణిజర్ల, జనవరి 10: పల్లిపాడు ఫ్రెండ్స్‌యూత్, సంతూర్ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని పల్లిపాడు గ్రామంలో బుధవారం సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. తీరొక్క రకాల ముగ్గులతో గ్రామంలో సంక్రాంతి శోభ కన్పించింది.

సంక్షిప్తం

నర్సరీ పనులు ప్రారంభం

పెనుబల్లి, జనవరి10: పెనుబల్లి పంచాయతీ కార్యాలయం వెనుక నర్సరీ పనులను సర్పంచ్ తావునాయక్ బుధవారం ప్రారంభించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెనుబల్లి, జనవరి 10: పెనుబల్లిలోని విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల దృష్ట్యా గురువారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ తెలిపారు.

'సావిత్రీబాయి పూలే, ఫాతిమాలు చదువుల తల్లులు'

రఘునాథపాలెం, జనవరి 10: సావిత్రీబాయి పూలే, ఫాతిమాలు చదువుల తల్లులని సామాజిక ఉద్యమ నాయకురాలు సీతామహాలక్ష్మి అన్నారు. సావిత్రీబాయి జయంతి సందర్భంగా అంబేద్కర్ అద్యయన వేదిక ఆధ్వర్యంలో ఖానాపురంలో లక్ష్మి అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

'ఈ-వ్యర్థాల నిర్వహణ'పై సాయిస్ఫూర్తిలో అవగాహన

సత్తుపల్లి రూరల్, జనవరి 10: 'ఈ-వ్యర్థాల నిర్వహణ' అనే అంశంపై గంగారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టాస్క్ ట్రైనర్ కార్తికేశ్వరి రాణి అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ చెన్నుపాటి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

వృద్ధులకు రగ్గులు పంపిణీ

వేంసూరు, జనవరి 10: సత్తుపల్లికి చెందిన సుధా చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్, ఆయుర్వేద వైద్యురాలు సుధారాణి ఆధ్వర్యంలో బుధవారం వేంసూరు ప్రగతినగర్‌లో 20 మందికి రగ్గులు పంపిణీ చేశారు.

ఓపెన్ టోర్నమెంట్ క్రికెట్ పోటీలు ప్రారంభం

వైరా టౌన్, జనవరి 10: సంక్రాంతి పండుగ సందర్భంగా రాజీవ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ టోర్నమెంట్ క్రికెట్ పోటీలను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ బుధవారం ప్రారంభించారు.

హామీలను అమలు చేయాలి

ముదిగొండ, జనవరి 10: ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వీలైనంత త్వరగా అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు కోరారు. వెంకటాపురంలో బుధవారం జరిగిన యూటీఎఫ్ మహాసభలో ఆయన మాట్లాడారు.

బీఆర్ఏవోయూ ఓపెన్ డిగ్రీలో ప్రవేశానికి అవకాశం

మధిర, జనవరి 10: అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ద్వారా తమ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో చేరడానికి ఈ నెల చివరి వరకు అవకాశం ఉందని మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ కే.రవికుమార్ బుధవారం తెలిపారు. మరిన్ని వివరాలకు 9704614718 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

'శాస్త్రీయ లౌకిక విద్యా విధానాన్ని అమలు చేయాలి'

తిరుమలాయపాలెం, జనవరి 10: శాస్త్రీయ లౌకిక విద్యావిధానాన్ని అమలు చేసి అందరికీ నాణ్యమైన విద్య అందించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు కోరారు. మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.

14న గాలిపటాల పోటీలు

ఎర్రుపాలెం, జనవరి 10: సంక్రాంతి సందర్భంగా వాసవీ క్లబ్, ఆర్య వైశ్య మహాసభల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 14న సాయంత్రం 3 గంటలకు ఎర్రుపాలెంలో గాలిపటాల పోటీలు నిర్వహించనున్నట్లు వాసవీ క్లబ్ బాధ్యులు వెంకటఅప్పారావు, పరమేశ్వరరావు తెలిపారు.

పొండురంగాపురంలో శ్రీరామ నామస్మరణ

అక్షింతలను పంపిణీ చేస్తున్న ఆలయ కమిటీ బాధ్యులు

రఘునాథపాలెం, జనవరి 10: ఖమ్మం పొండురంగాపురం కాలనీలో బుధవారం శ్రీరామ నామస్మరణ మార్మోగింది. అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ కన్నుల పండువగా జరిగింది. అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలకు పొండురంగాపురం ఆలయ కమిటీ బాధ్యులు మంగళవారం శోభాయాత్ర నిర్వహించి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు కోలాట నృత్యాలు ప్రదర్శించారు. కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి బిత్తిని ఉపేందర్, ఉపాధ్యక్షుడు కుర్రా మాధవరావు, కోశాధికారి శీలం శ్రీను, ఇతర బాధ్యులు గోపి, ముక్కపాటి శ్రీను, శీలం తిరుపతి రావు, కృష్ణారెడ్డి, యల్లంకి నర్సింహారావు, ఉపేంద్రాచారి, మోరం వీరన్న, సురేశ్, ఎం.శ్రీను, లింగయ్య, చిర్రా రాంబాబు, గూడూరు శ్రీను, బండారు జోగయ్య, పంపుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లిలో..

కారేపల్లి, జనవరి 10: మండలంలోని కారేపల్లి క్రాస్‌రోడ్డులోనూ అయోధ్య రాముడి పూజిత అక్షింతలను స్థానిక మహిళలు ఇంటింటికీ పంపిణీ చేశారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **నామా సీతమ్మ**, W/o : **గోవర్ధన్**, **వయస్సు** : 47 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : 3-54, చిన్నకోరుకొండి గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, కల్లూరు రెవిన్యూ మండల పరిధిలోని, చిన్నకోరుకొండి గ్రామ పంచాయితీ ఏరియాలోని, చిన్నకోరుకొండి రెవిన్యూ రికార్డు దాఖలా విస్తీర్ణం : 235-00 చ॥గ॥ స్థలము లేదా 196.4 చ॥మీ॥ నివేశన స్థలము మరియు దానిలో గల ఇంటి నెం. 3-84 నెంబరు గల రేకుల ఇల్లు వైశాల్యం : 216 చ॥అ॥, **డాక్యుమెంట్ నెం. 1698/2023** గల స్థిరాస్తికి సంబంధులు : **తూర్పు**: గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : నామా వెంకటేశ్వర్లు గారి ఇల్లు, **ఉత్తరం** : నామా మైసయ్య గారి ఇల్లు, **దక్షిణం** : గవర్నమెంట్ స్కూల్

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

యువత వ్యసనాలకు బానిస కావద్దు: సీఐ

సత్తుపల్లి, జనవరి 10: యువత దురలవాట్లకు లోనై వ్యసనాలకు బానిసలు కావద్దని సీఐ మోహన్ బాబు సూచించారు. సత్తుపల్లిలోని తన కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో అపారమైన విజ్ఞానం కలిగిన యువతీయువకులు ఉన్నారని అన్నారు. క్షణికావేశానికి లోనై మత్తు పదార్థాలను తీసుకోవద్దని సూచించారు. కోడిపందేలు, పేకాట నిర్వహణ స్థావరాలపై దాడులు చేసి వారం రోజుల నుంచి 30 మందిపై కేసులు నమోదు చేశామన్నారు.

'ఆటోక్యాడ్'పై ఎస్‌బీఐటీలో శిక్షణ

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 10: ఆటోక్యాడ్‌పై టాస్క్ ఆధ్వర్యంలో నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. త్రీడీ డిజైనింగ్, బిల్డింగ్ ప్లాన్, కంప్యూటర్ డిజైన్, ఇంజనీరింగ్ డ్రాయింగ్, బిల్డింగ్ అంచనాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ట్రైనర్ షాజుకుమార్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

'ప్రియదర్శిని'లో కల్చరల్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న కాటేపల్లి నవీన్‌బాబు

ఖమ్మం రూరల్, జనవరి 10: మండలంలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో 'సృజనోత్సవ్-2024' జాతీయస్థాయి టెక్నో ఫెస్ట్ కల్చరల్ పోస్టర్‌ను కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు ఆవిష్కరించారు. ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని కళాశాలలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ నెల 26,27 తేదీల్లో సృజనోత్సవ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థినుల్లో సాంకేతిక పరిజ్ఞానం, సాంస్కృతిక పరిజ్ఞానం వెలికితీయడమే కల్చరల్ ఫెస్ట్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. డాక్టర్ గోపాల్, రామారావు, వెంకటేశ్వరరావు, అట్లూరి వెంకటరమణ, శివకుమార్, నర్సింహారావు, రమేశ్, కుమారస్వామి, హరికృష్ణ, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 10: నగరంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. న్యూఇరా పాఠశాలలో విద్యార్థులంతా సంప్రదాయ వస్త్రాలు ధరించారు. విద్యార్థినులు రంగవల్లులతో పాఠశాలను అలంకరించారు. బొమ్మల కొలువు నిర్వహించారు. భోగిపండ్లు, గంగిరెద్దులాటలు, హరిదాసు వేషధారణల వంటి కార్యక్రమాలు అలరించాయి.

త్రివేణి పాఠశాలలో..

త్రివేణి పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు పతంగులను ఎగురవేసి పాఠశాలలో సంక్రాంతి శోభను ఆవిష్కరించారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లి/ సత్తుపల్లి టౌన్, జనవరి 10: సత్తుపల్లి పట్టణం గుడిపాడు రోడ్డులో త్రివేణి పాఠశాల